వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్
- నూజివీడులో వలంటీర్లకు వందనం

నూజివీడు: వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి ముంగిటకే అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. వలంటీర్లు కరోనా సమయంలో అందించిన సేవలు మరువలేనివన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. వలంటీర్లపై నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్న చంద్రబాబుకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు..

సీఎం జగన్ మాట తప్పడు, మడమ తిప్పడని, ఆయన ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే ప్రతాప్ పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయడమే తప్ప మోసం చేయడం తెలియదని, జనం గుండెల్లో ఉన్న జగన్‌ను ప్రతిపక్షాలు ఏమీ చేయలేవన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి టీడీపీ నాయకులకు ప్రజలు గుర్తుకు వచ్చారని, వాళ్ల మాయమాటలు నమ్మొద్దన్నారు. చంద్రబాబుని 2014లో ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడం వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కు పోయిందని ధ్వజమెత్తారు.

చంద్రబాబుకు పథకాలు ఇప్పుడు గుర్తొచ్చాయా..

అధికారంలో ఉన్నప్పుడు ఒక్క పథకం కూడా ప్రజలకు అమలు చేయకుండా, ఇప్పుడు అధికారం కోసం అదిచేస్తా, ఇది చేస్తా అంటూ ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. నూజివీడు మూడుసార్లు వచ్చి మూడు మొక్కలు నాటి వెళ్లారు తప్పితే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీ ఇక్కడకు వలస పక్షులను తెస్తోందని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్రలను సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీ దుర్గ, ఎంపీపీ ఆరేపల్లి శిరీష, జెడ్పీ వైస్‌చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యన్నారాయణ, క్రిస్టియన్ మైనారిటీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, నాయకులు కోటగిరి పూర్ణిమ, ఆరేపల్లి రాంబాబు, అక్కినేని ప్రేమసాయి, పాలడుగు విజయ్‌కుమార్, అచ్చి కాసులు, వద్దాది త్రినాధ్‌రావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లకు సేవా వజ్ర పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

వలంటీర్ల సేవలు మరువలేం

తిరువూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకందించడంలో వలంటీర్ల సేవలకు వెలకట్టలేమని తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు మండల పరిషత్, నగర పంచాయతీ కార్యాలయాల్లో వలంటీర్లను సముచిత రీతిలో ప్రభుత్వం గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, ఎంపీపీ గద్దల భారతి, కమిషనర్ లోవరాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు యరమల రామచంద్రారెడ్డి, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు మరువలేనివి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): గ్రామాలు, పట్టణాల్లో నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్ల సేవలు మరువలేనివని మైలవరం నియోజకవర్గం ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు యాదవ్ అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేర్చుతున్నారన్నారు. ఒకరికి సేవారత్న, 322 మందికి సేవామిత్ర అవార్డులు అందజేసి సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుంజా శ్రీనివాస్, మిక్కిలి శరభయ్య, జోగి రాము, మేడపాటి నాగిరెడ్డి, పోలగంగు రాణి, నాగరాజకుమారి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

ఆగిరిపల్లి: వలంటీర్ల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. వలంటీర్ల వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆగిరిపల్లిలో సేవా వజ్ర, సేవా రత్న, సేవమిత్ర పురస్కారాలను వలంటీర్లకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్ల సీఎంగా ఉన్నా చెప్పుకోదగ్గ పథకం, అభివృద్ధి చేయలేకపోయారన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. సేవ వజ్ర ఇద్దరు వలంటీర్లకు, సేవరత్న ఐదుగురుకి, సేవా మిత్ర 284 మంది వలంటీర్లకు ఎమ్మెల్యే అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ళ కృష్ణంరాజు, జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, వైస్ ఎంపీపీ కొండ వరదలు రమేష్, తహసీల్దార్ మృత్యుంజయరావు, ఎంపీడీవో శామ్యూల్, జిల్లా ఉపాధ్యక్షురాలు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజన కుమారి, పెరికా కార్పొరేషన్ డైరెక్టర్ అత్తి పార్వతి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మైలవరం: ... బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయిలో ఉత్తమ పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లను సన్మానించి సేవా రత్న మెడల్స్ అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకనుగుణంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నిత్యం అందుబాటులో ఉంటున్న వలంటీర్లు నిజమైన సేవకులన్నారు. కరోనా సమయంలో బాధితులకు బాసటగా నిలిచిన వలం...



తిరువూరులో వలంటీర్లను సన్మానిస్తున్న స్వామిదాసు



కొండపల్లిలో వలంటీర్‌ను సత్కరిస్తున్న సర్నాల తిరుపతిరావు, తదితరులు

గంపలగూడెం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వలంటీర్లు కీలకపాత్ర వహిస్తున్నారని, వారి సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ల సేవలను గుర్తించి అందజేసిన సేవామిత్ర, సేవా రత్న అవార్డుల పంపిణీకై మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలప్రసంగించారు. వలంటీర్లలో ఐదుగురికి సేవారత్న, 380 మందికి సేవా మిత్ర అవార్డుల పంపిణీ చేశారు. సేవరత్నాలుగా యద్దనపూడి గోపీచంద్(మేడూరు), పీ అనూష (గుళ్ళపూడి), కాల సాని కృష్ణకుమారి(అమ్మిరెడ్డి గూడెం), తల్లాడ స్వాతి (కొత్తపల్లి), కోట కార్తీక్(నెమలి)లకు సేవరత్న మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నర్సారెడ్డి, ఆలపాటి ఉమా, బొల్లా కరుణాకరరావు, మాజీ ఎంపీపీ కోట దాసు, ఏఎంసీ వైస్ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్లకు నూతన వస్త్రాల బహూకరణ



వలంటీర్లకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్

నూజివీడు: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగిరి పూర్ణిమ తన వార్డులో పనిచేస్తున్న వలంటీర్లకు నూతన వస్త్రాలను అందజేశారు. పట్టణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా నూతన వస్త్రాలను వలంటీర్లకు అందించారు. పూర్ణిమ మాట్లాడుతూ కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. సొంత రక్తసంబంధీకులు, బంధువులే రాని సమయంలో వలంటీర్లు వచ్చి మందులు, పాలు, కూరగాయాలు, నిత్యావసర వస్తువులు అందించారన్నారు. పూర్ణిమను ఎమ్మెల్యే ప్రతాప్ అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మేము సిద్ధం - మా పోలింగ్ బూత్ సిద్ధం



చింతలవల్లి (ముసునూరు): మా ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావును గెలిపించుకుని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడానికి, మేము సిద్ధం.. మా పోలింగ్ బూత్ సిద్ధం అంటూ ఎస్సీ ఏరియా ప్రజలు నినదించారు. మండలంలోని చింతలవల్లి ఎస్సీ ఏరియాలో గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సుగసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మేము సిద్ధం - మాపోలింగ్ బూత్ సిద్ధం అంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ పిల్లి సత్యనారాయణ, ఎంపీటీసీ సుధాకర్, రవిప్రకాష్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

నూజివీడు: నూజివీడులోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల అండ్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.శ్రీలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐదో తరగతికి దరఖాస్తు చేసుకోవడానికి నాలుగో తరగతి చదువుతూ ఉండాలని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతూ ఉండాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

కాలుష్య నివారణకు చర్యలు చేపట్టండి

షాబూఖారీ మసీదు ఆస్థాన పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్‌రజా



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ప్రసిద్ధి గాంచిన షాబూఖారీ దర్గా ప్రాంతంలో ప్రబలుతున్న కాలుష్యం నివారణకు ఎన్టీటీపీఎస్ అధికారులు చర్యలు చేపట్టాలని షాబూఖారీ మసీదు ఆస్థాన పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్‌రజా కోరారు. దర్గా వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో కాలుష్యం వలన మదర్సా విద్యార్థులు, భక్తులు పడుతున్న ఇబ్బందులు తెలియజేశారు. బొగ్గు, బూడిద కాలుష్య కోరల్లో దర్గా చిక్కుకుందన్నారు. గతేడాది జిల్లా కాలుష్య నివారణ బోర్డు సభ్యులు ఈప్రాంతంలో కాలుష్యాన్ని యంత్రాలతో కనుగొన్నారన్నారు. ఏడాది దాటినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి నాలుగో వార్డు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం బుధవారం జరిగింది. మున్సిపాల్టీ సచివాలయాల కో ఆర్డినేటర్ లంకే అంకమోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రోహిత్, విజయకుమార్ వైద్య బృందం మధుమేహం, బీపీ, రక్తపరీక్షలు, ఈసీజీ, కళ్లు, దంత, సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు జరిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు నిడుముక్కల శివశంకరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వృత్తులపై అవగాహన ఉండాలి



మైలవరం: విద్యార్థులు సామాజిక వృత్తులపై అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ తెలిపారు. మైలవరం శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో సామాజిక వృత్తులపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్పర్స్ (సామాజిక వృత్తుల సహాయకులు) పేరిట పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో వివిధ వృత్తులకు చెందిన ఉపాధ్యాయుడు, వైద్యుడు, న్యాయవాది, రైతు, సైనికుడు, పారిశుద్ధ్య కార్మికుడు వంటి అనేక వృత్తులకు సంబంధించి వేషధారణలు ప్రదర్శించారు. జే రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగశ్రావ్యకు ఏజీస్ గ్రహంబెల్ పురస్కారం



గంపలగూడెం: భీమవరం విష్ణుమహిళా కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న మండలంలోని ఊటుకూరుకు చెందిన పద్మనాభుని నాగశ్రావ్యకు ఏజీస్ గ్రహంబెల్ పురస్కారం లభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ సహకారంలో నిర్వహించిన ఏజీస్ 14వ ఎడిషన్ పోటీలో ఆమె ఈఅవార్డు పొందింది. రాతపరీక్ష, కోడింగ్, టెక్నికల్ రౌండ్‌లో శ్రావ్య ఉత్తమ ప్రతిభ చూపడంతో ఈపురస్కారం పొందారు. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన ఏజీస్ 14 ఎడిషన్ గ్రాండ్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర రవాణా, రహదారుల శాఖామాత్యులు నితిన్ గడ్కరీ, కేంద్ర సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖామాత్యులు నారాయణ్ చేతుల మీదుగా ఏజీస్ గ్రహంబెల్ పురస్కారం, రూ.7 లక్షల స్కాలర్‌షిప్ నగదును శ్రావ్య అందుకొంది. శ్రావ్యను కళాశాల ప్రిన్సిపాల్ జీ శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ విభాగం అధిపతి సుబ్బరాజు, డైటాసైన్స్ విభాగం అధిపతి ఎమ్.శ్రీకృష్ణ అభినందించారు.

ఘనంగా మాతృభాషాదినోత్సవం

మైలవరం: మాతృ భాషలో భావ సంగ్రహం సులభం అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృ భాష విషయంలో శ్రద్ధ వహించాలని హితవు పలికారు. తెలుగు శాఖాధ్యక్షుడు డాక్టర్ మెండా దేవానందకుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవం ఫిబ్రవరి 21 జరపాలని యునెస్కో ప్రకటించిందని, 2000 సంవత్సరం నుంచి ప్రతి దేశంలో, ప్రతి ప్రాంతంలో మాతృ భాష దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. బంగ్లా దేశీయులు చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా ప్రతి ఏటా ఈ అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ రూపమే మాతృ భాష

మైలవరం: అమ్మ రూపమే మాతృభాష అని, అమ్మత జలపాతం మన తెలుగు భాష అని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు బుధవారం తెలిపారు. మన మాతృ భాష అయిన తెలుగును పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా బుధవారం మైలవరం నియోజకవర్గ ప్రజలకు సర్నాల తిరుపతిరావు శుభాకాంక్షలు తెలిపారు. మైలవరం శ్రీలీలావతి గిరిజన పాఠశాలలో మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భాష ద్వారా భావ వ్యాప్తి, సామాజిక, కుటుంబ ఆన్యోన్యత వృద్ధి చెందుతుందన్నారు. తెలుగు మాతృ భాష విశిష్ఠతను తెలియజేశారు. తెలుగుతల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తెలుగ పద్యాలు, భావాలను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి జే రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాచవరం ఎంపీపీ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. ఎంతటి ఉన్నత హోదాలో ఉన్నా మాతృభాషను మరవకూడదని హెచ్ఎం నాగమల్లేశ్వరి తెలిపారు. ఉపాధ్యాయులు ఇర్ఫాన్‌పాషా, అనూరాధ పాల్గొన్నారు. కొండపల్లి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాతృభాష మాధుర్యాన్ని వక్తలు వివరించారు. జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, సభ్యులు ఎస్.నాగరాజు, సర్దార్ సాహెబ్ పాల్గొన్నారు. గుంటుపల్లి జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పద్యపఠనం, సామెతలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వివిధ వేషధారణతో అలరించారు. విజేతలకు హెచ్ఎం సంధ్యారాణి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవి



తిరువూరు సిద్ధార్థ స్కూల్లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నిర్వాహకులు



గంపలగూడెం మండలం పెనుగొలనులో కవుల చిత్రపటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి

తిరువూరు: విద్యార్థులకు మాతృభాషలో బోధన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ప్రాథమిక తరగతుల్లో ఈ బోధన మానసిక వికాసానికి దోహదం చేస్తుందని తెలుగుభాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు అన్నారు. తిరువూరు సిద్ధార్థ స్కూలులో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఆంగ్లభాషతో పాటు తెలుగులోనూ పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవుల చిత్రపటాల ప్రదర్శన

పెనుగొలను(గంపలగూడెం): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మండలంలోని పెనుగొలనుశాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. విశ్రాంత ఎంఈఓ వీ శేషిరెడ్డి మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. పలువురు కవుల చిత్రపటాలను చేతబూని గ్రామంలో ప్రదర్శించారు. చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకొంది. స్థానిక షిర్డీసాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లైబ్రరీ నిర్వహణ అధికారి జే శ్రీలత, ఉపాధ్యాయులు పీ రవికుమార్, పీ హరి, మాధవ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన డీసీఎంఎస్ వాహనం

ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

గంపలగూడెం: తిరువూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్ బుధవారం ప్రమాదానికి గురైంది. సేకరించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిరువూరు-విజయవాడ వయా గోసవీడు, కంచికచర్ల బస్‌సర్వీసు తిరుగు ప్రయాణంలో తెలంగాణ రాష్ట్రం ఎర్రుపాలెం మండలం మీనవోలు దగ్గర ప్రమాదానికి గురైంది. ఘటనా స్థలంలో ఎదురుగా వస్తున్న డీసీఎంఎస్ వాహనం ఢీకొనటంతో ప్రమాదం వాటిల్లింది. బస్‌కు డ్రైవర్ సైడ్ పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో బస్ డ్రైవర్ శేఖర్ బస్‌లో ఇరుక్కుపోవడంతో అతి కష్టం మీద గ్రామస్తులు, ప్రయాణీకులు బయటకు తీశారు. డ్రైవర్ కాళ్లకు తీవ్రంగా గాయం అయ్యింది. కాగా ఘటనపై బస్ కండక్టర్ విజయదుర్గ ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.



తెలంగాణ రాష్ట్రం మీనవోలు వద్ద ప్రమాదంలో ధ్వంసం అయిన తిరువూరు ఆర్టీసీ బస్సు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విజయవాడ రూరల్: నున్న పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ డీఈఈ హరిబాబు బుధవారం తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ వైర్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని డీఈఈ కోరారు.

బలివే హుండీల ఆదాయం రూ.1,85,500

ముసునూరు: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బలివే రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో గత ఏడాది ఉత్సవాల ముగింపు నాటి నుంచి, బుధవారం వరకు లభించిన హుండీల ఆదాయన్ని లెక్కించినట్లు ఈఓ నల్లూరి సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆలయంవద్ద దేవదాయ శాఖ గన్నవరం తనిఖీదారు వి.సుధాకర్, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో దేవదాయ శాఖాధికారులు హుండీల ఆదాయం లెక్కించగా రూ.1,85,500 ఆదాయం లభించిందన్నారు. అనంతరం కొబ్బరి చిప్పల సేకరణ కోసం వేలం నిర్వహించారు. కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను హక్కు వేలంలో ఏలూరుకు చెందిన పల్నాటి పరమేశ్వరి రూ.1,12,000లకు వేలం దక్కించుకున్నారు. సర్పంచ్ రావు ప్రవీణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగుల నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణ పనులు ప్రారంభం

లంబాడీతండా(గంపలగూడెం): మండలంలోని వినగడప శివారు లంబాడీతండాలో బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఉపసర్పంచ్, అచ్చం పేరంటాళ్ళ దేవాలయం చైర్మన్ మేచినేని నాగమల్లేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అటవీ, కొండ ప్రాంతం కారణంగా పలుగ్రామాలకు సెల్‌సిగ్నల్ సమస్యతో సెల్‌వినియోగం అవకాశం లేకపోవడంతో అత్యవసర సమయంలో నానాతంటాలు పడుతున్నారు. దీంతో అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలు టవర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు యునెస్కో నిధులు రూ.80 లక్షలు మంజూరు కావడంతో టవర్ నిర్మాణానికి పనులను చేపట్టారు. త్వరలో లంబాడీతండా, నారికింపాడు, అనుముల్లంక, కొత్తపల్లి, వినగడప, కనుమూరు ప్రజలకు సెల్‌సిగ్నల్ సక్రమంగా అందనుంది.



లంబాడీతండాలో సెల్‌టవర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న నాగమల్లేశ్వరరావు తదితరులు

నేటి నుంచి బాలరావమ్మ తల్లి తిరునాళ్ల

ఆగిరిపల్లి: మండలంలోని తోటపల్లిలో దుగ్గిరాల బాల రావమ్మ తల్లి తిరునాళ్ల గురువారం నుంచి ప్రారంభమవుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవాలు తోటపల్లి, కనసానపల్లిలో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతాయి. ఆగిరిపల్లిలో ఉత్సవాలు ఈనెల మంగళవారమే ప్రారంభమయ్యాయి. మండలంలో ఈ మూడు గ్రామాల్లో తిరునాళ్ల ఒకేసారి జరుగుతూ ఉండటం విశేషం. తోటపల్లిలో నిర్వహించే తిరునాళ్లకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఈనెల 23న తోటపల్లి గ్రామంలో రాత్రి 9 గంటలకు అమ్మవారి ఊరేగింపు, 24న అమ్మవారి ప్రభ మహోత్సవం, పాల పొంగళ్లు, పూలంగి, ఉయ్యాల సేవలు జరుగుతాయి. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎడ్లబండిపై ప్రభలతో భక్తులు తరలిరావడం ఇక్కడ ప్రత్యేకత. మాఘ పూర్ణమి తిరునాళ్లను పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆగిరిపల్లి, కనసానపల్లి, తోటపల్లి గ్రామాల్లోని ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



తోటపల్లిలోని దుగ్గిరాల బాల రావమ్మ తల్లి

పెద్ద తిరునాళ్లకు విస్తృత ఏర్పాట్లు

పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీతిరుపతమ్మవారి కల్యాణ మహోత్సవాల (పెద్ద తిరునాళ్ల)కు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణం చూసేందుకు వీఐపీ పాస్‌లు ఏర్పాటు చేయడంతోపాటు రూ.200 టికెట్లు 1000 సిద్ధంగా ఉంచుతున్నామని ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈవో కె.రమేష్‌నాయుడు బుధవారం తెలిపారు. కల్యాణాన్ని భక్తిచానల్ ద్వారా శుక్రవారం రాత్రి కల్యాణం జరిగే సమయంలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వారు వివరించారు. కల్యాణం రోజున మునేరు అవతల ఆడిటోరియంలో దీక్ష విరమించిన స్వాములతోపాటు 20 వేల మందికి పైగా భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచే భక్తులకు భోజనం అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టారు. ఐదు రోజుల పాటు ఆలయం వద్ద అంబులెన్స్, మెడికల్ క్యాంప్‌తోపాటు ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు.

భక్తులకు 1.50 లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు ఈవో తెలిపారు. కల్యాణం పూర్తయిన తరువాత అమ్మవారి తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేస్తామన్నారు.

24న విగ్రహాల ప్రతిష్ఠ

ముసునూరు: గోపవరం శివారు నాగేంద్రపురం సెంటర్‌లో ఈ నెల 24న శ్రీప్రత్యక్ష నాగేంద్ర స్వామి నూతన ఆలయ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. భక్తులు సందర్శించాలని కోరారు.